గ్రామజీవనంలో స్మృతులు :

# కంచె చేను మేస్తే....?

కె. ఆర్. మూర్తి

'మంగళవారం పొద్దుటికైనా తప్పకుండా రావాలె. లేకపోతే...'

బాస్ హుకుమ్. 'లేకపోతే' అని ఆ బెదిరింపు కూడా అవసరం లేదు—ఇద్దరు మరదళ్ళ మొహాలు పడ్డ ఫర్మానా అందిన తరువాత. కార్డయినా ఎక్స్‌ప్రెస్ టెలిగ్రామంత పనిచేస్తుంది ఆడవాళ్ళు రాస్తే.

ఇలాంటప్పుడే బస్సు జీవితంమీద గాలి మళ్ళేది. కాళ్ళు కింద పెట్టకుండా అడుగడుక్కూ కాఫీ చప్పరిస్తూ చేయొచ్చు ఎంత ప్రయాణాలైనా. ఇక్కడ తెల్లవారుగట్లే లేచి ఐదుమైళ్ళు నడిస్తే గాని మొదటి బస్సు అందదు. మొదటి బస్సు అందితేగాని తొమ్మిదిగంటలబండి అందదు. అప్పటికే రాత్రే ఫ్లాస్కుల్లో కాఫీతో నింపి తయారైనా ప్రయాణానికి - వీరాస్వామిని సగం తోడుగా ఉంటాడనీ, సగం అవసరంగా కొన్ని వస్తువులు గుంటూరునుంచి ఇంటికి తీసుకొని వెళ్ళటానికనీ వెంటబెట్టుకొని బయలుదేరాను. బారినపడ్డ తరువాత వేకువజామున ఈ విధంగా స్వచ్ఛమైన గాలి పీలుస్తూ ప్రకృతిసౌభాగ్యాలు అనుభవించే అదృష్టం బస్సువాళ్ళకు ఎంగురు పట్టుందని నన్ను నేను ఓదార్చుకుంటూ ఉండగా తెల్లతెల్లవారింది.

దూరాన ఎవరో మాకు ఎదురుగా వస్తున్నట్లుంది. తలమీద తట్టకూడా ఉన్నది. ఆడమనిషి. వీరాస్వామి నాతో చెప్పాడు రహస్యంగా 'నువు మాట్లాడకుండా చూస్తా ఉండన్నయ్యా! నేనొక తమాషా చూపిస్తా'నని.



ఆ మనిషిదగ్గరకు వచ్చిన తరువాత మొదలుపెట్టాడు.

'ఏయ్, ముసలమ్మా ఏంటవి ?'

'బీరకాయలు'

'ఎట్లా ఇస్తా, దించు తట్ట'

'కొనేబేరమా పెట్టే బేరమా పోదూ'

'కొంటానో లేదో తట్ట దించుమూ' అని తగాదాకు దిగాడు. నాకూ ఏమి నచ్చలేదు ఈ తమాషా. 'పోనియ్యరా' అని అనబోయి మాట ఆపుకున్నాను.

తప్పనిసరి అన్న ఆ మనిషి తట్ట దింపుకున్నది. వీరాస్వామి బేరం చేస్తూ ముదురని, లేతని ఎంతో కష్టపడి ఏర్చుకున్న కాయలన్నీ చిందరవందర చేశాడు. కాయల అడుగున చెత్త కనపడింది. 'కాయలు కాక ఇంకేంటో ఉన్నదేంట్యే' అన్నాడు, అన్నం మూట లెమ్మని చెప్పింది. వీరాస్వామి ఊరుకోలేదు. 'అసలు బేరం ఇదండీ' అంటూ ఒకసీసా బయటికి తీశాడు. నాకు దాన్ని అందిచ్చి ఇంకా ఐదారుసీసాలు తీసి కిందపెట్టాడు. నాకు మూత తీయకుండానే తెలిసింది దొంగసారాయని. ఏ వూరు, ఎక్కడికి వెళ్ళుతున్నావని అడుగుతూ 'లే, స్టేషన్‌కు పోదాం' అన్నాను. వీరాస్వామి నటనకు నవ్వొచ్చింది కాని, నాకు కూడా కాస్త నాటకం ఆడాలనిపించింది. 'బట్టీ ఎక్కడ పెట్టా ముసల్దానా' అన్నా. నడవటానికి అనుకూలంగా ఉంటుందని పైజామా, బూట్లు చలికోసమని స్వెట్టరు, మఫ్లరు వేసుకున్నా. బహుశ ఈ వాలకం చూసి నేనేదో ఉద్యోగస్థుణ్ణనుకొన్నట్టుంది. 'నేను కూలిడబ్బుల దాన్నే,'

రట్చిండి బాబూ, నా బొరి తాడు తెగా ఆ రాగ వృలు నా కొంప తీశాడం'టూ నా కాళ్ళమీద పడ్డది. కాసేపు ఏడిపించి 'ఈ మాటు కనపడ్డావా నాలుగునెలు జైల్లో వేయిస్తా'నని చెప్పి వీరా స్వామితో 'దానిపేరూ, ఊరూ కనుక్కొని పంపించరా' అని ముందుకు సాగిపోయి ... ఫర్లాంగుదూరం పోయి వెనకకు తిరిగిచూసే వీరా స్వామి వెనకబడి ఉన్నాడు. సంచి వాడిదగ్గర ఉన్నది. పట్టు తీసుకుందామని ఎంత పిల్చినా తొలిగితొలిగి ఉంటాడు. చివరకు దగ్గరకు వస్తే కొట్టింది గుప్పున కాపుసారాయివాసన. నాకు ఎంతో కోపమొచ్చింది. కాదాబదా అరిచాను, వాడు సిగ్గుపడ్డాడు. భయపడ్డూ 'కొండాపున్నా దొరకదు కదా' అని ఒక గుక్క వేశాను, నువ్వు కొట్టండి, చంపండి' అన్నాడు. మెల్లగా నా అంతర్వాణి చెప్పింది, వాడికేమీ తప్పులేదని. నాదే తప్పంటుందేమోనని అంతర్వాణితో తగాదా పెట్టుకోలేదు.

కాని సారాయితాగిన మనిషిని వెంటబెట్టు కొని యెలాగ ఈ రోజుల్లో ప్రయాణం చెయ్యటం- మద్యపాననిషేధం అమలుపరిచిన తరువాత. పైగా పరువుపోతుంది. కట్టుకున్న మల్లగుడ్డ లున్నా అయినట్టయితే బాగుండేది. కాని ఒక ఆలోచన తట్టింది. 'బస్సు దగ్గరకు వచ్చిన తరు వాత నాతో కలిసిరావద్దని చెప్పాను.

బస్సు రిత్తాగుగా ఉన్నది అదృష్టమే. కాని ఆ రెండో సీటులో ఎవరో కోట్లు వేసుకున్న వాళ్ళున్నా దూ ఎగిగానంత భయమేసింది బందీపాటు చేసు కొని వెనకసీటులో కూర్చొమని సైగచేశా వీరా స్వామికి.

మొందుసీటులో కూర్చుందామని పోయినా. సబ్ ఇన్స్పెక్టరు ఉన్నాడు. రెండోసీటులో కాన్‌స్టేబిల్ అక్కడ ఖాళీ లేదని చెప్పాడు నాతో. 'నాకు తెలుసులే' అంటూ ఇన్స్పెక్టరు పక్కనే కూర్చోబోతే ఆయన మిర్రి మిర్రి చూసి ఇక లాభం లేదనుకొని గుడ్లురిచేసుకొని కండ క్టరుకోసం వెతికాడు చూపులో. కండక్టరు ఈ పరిసితి ముందుగా వస్తుందని తెలుసుకొనే కాఫీ హోటల్లో దాక్కున్నాడు. నా దగ్గర కాఫీకి అప్పుడప్పుడు నాలుగుడబ్బులు రాల్చుతుంటాడు. కాంగ్రెసు మంత్రివర్గం వచ్చిన తరువాత లంచాలు తీసుకోటం, దబాయించటం మొదలైన హక్కు లు ఉద్యోగస్తులవద్దనుండి కొందరు కాంగ్రెసు పెద్దలు లాక్కోటం మొదలుపెట్టటంవల్ల కాంగ్రెస్‌తో సంబంధంగల నా బోటివాళ్ళంటే కాస్త భయమేర్పడ్డది. ఈ రెండింట్లో ఎందువల్ల అయితే నేమి కండక్టరు ముఖం తప్పించాడు. సబ్ ఇన్స్పెక్టరుకూడా నా ఖద్దరుగుడ్డలు చూసి గామాలె కాస్త పక్కకు సద్దు ... . కాని వీరాస్వామి వాసన నాకు ఇంకా కొడ్తూనే ఉన్నది.

ఇన్స్పెక్టరుగారి పక్కన కూర్చున్న తరువాత ఇంకా ఎక్కువైంది. మొదట అనుమానం, భయం వల్ల కలిగిందనుకున్నా. నిజంగానే-పక్కన ఉన్న పెద్దమనిషివద్దనుండే వస్తున్నది. రాత్రంతా సారాయిలోనే నానాడేమో. గామాలె కాయ కదిలితే ఇంకా ఎక్కువైంది.

ఊరుకోలేక వాడ్ని 'మద్యనిషేధ చట్టంక్రింద ఏమన్నా కేసులు పట్టుకున్నారా' అంటే పలికి తేగా నాతో. ఈ ప్రపంచంతో సంబంధం లేన ట్టుగా ధ్యానముద్ర పట్టారు.


కృష్ణవేణి సిరాలు




ఉల్లమలరఁ జేయు నల్లఁదనమునందు,
పరుగు తరుగు లేని పాఱుదలను,
ఎదకు నింపుఁగూర్చు కృష్ణవేణిసిరాలు
పొదలు కృష్ణవేణి నదిని బోలి.

మద్రాసు, దక్షిణజిల్లాలకు డిస్ట్రిబ్యూటరు:
సి. ఆర్. తిరుమల్ ప్రసాద్,
141, గోవిందప్పనాయకన్ వీధి. మద్రాసు 1.